



జ్యోతిబసు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

జ్యోతిబసు ఆశయ సాధనకు కృషి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కమ్యూనిస్టు ఉద్యమ నేత, సంకీర్ణ ప్రభుత్వాల రథసారథి, రాజకీయాల్లో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పని చేసిన జ్యోతిబసు ఆశయ సాధన కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో జ్యోతిబసు 14వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబసు చిత్రపటానికి ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారతదేశ రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిధిలోనే రాష్ట్రాలకు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో అగ్రగణ్యుడు జ్యోతిబసు అని కొనియాడారు. ప్రపంచంలోనే ఒక కమ్యూనిస్టు పార్టీ ఐదేళ్లకోసారి ప్రజల ముందుకు వెళ్లి తిరిగి పరిపాలన చేజిక్కించుకోవడం అరుదైన ఘటన అని తెలిపారు. ప్రపంచంలో అనేక దేశాలు జ్యోతిబసు పాలనను కొనియాడాయని చెప్పారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితుడైన జ్యోతిబసు చివరి శ్వాస వరకు ఎర్రజెండా ఆశయ సాధన కోసం, ప్రజా సంక్షేమం కోసం, దేశంలో కమ్యూనిస్టు వ్యవస్థ స్థాపనకు పునాదులు వేసిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. మృతి చెందిన తర్వాత కూడా తన శరీరాన్ని వైద్య విద్యార్థులకు ఉపయోగపడేలాగా ఆస్పత్రికి దానం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. పరిపాలన ఉన్నన్నీ రోజులు ముఖ్యమంత్రిగా ఎన్నిసార్లు ఎన్నికైనా ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా, మచ్చలేని సాదాసీదాగా ఒక సామాన్యులుగా జీవించి ప్రజలకు ఆదర్శప్రాయులుగా నిలిచారని తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తుల నడవడికలను నేటి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అలవర్చుకోవాలని కోరారు. వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రామాంజనేయులు, పిఎస్.రాధాకృష్ణ, రామకృష్ణ, నగర కార్యదర్శులు రాముడు, రాజశేఖర్, సిఐటియు నాయకులు ఎమ్.డి.అంజిబాబు, విజయ్ పాల్గొన్నారు.

సాగని 'జల జీవన్'

- నత్తనడకన పనులు - 2024కు లక్ష్యం పూర్తవడంపై సందేహాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవస్థలకు చెక్ చెప్పడం, ప్రతి వ్యక్తికి 55 లీటర్ల స్వచ్ఛమైన నీటి అందించాలన్నది జల జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా గ్రామాల్లోని అన్ని కుటుంబాలకు కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. స్థానికంగా తాగునీటి వనరుల లభ్యత, అవసరమైన చోట అదనపు బోర్లు, ట్యాంకులు, పైపులైన్లు నిర్మించి తాగునీటి సమస్యను అధిగమించడం ప్రధాన కర్తవ్యం. 2024 నాటికి పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్దేశించాయి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే అప్పటికల్లా లక్ష్యం చేరుకోవడం సందేహంగానే కనిపిస్తోంది. మెటీరియల్ కొరత, పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి...

జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా 50 శాతం నిధులతో ఈ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో జలజీవన్ మిషన్ కోసం 721 గ్రామాలను ఎంపిక చేశారు. ఆ ఎంపిక చేసిన గ్రామాల్లో 3,45,796 గృహాలు ఉండగా, 23.20లక్షల జనాభా ఉంది. జలజీవన్ ప్రాజెక్టుకు ముందు 90,720 కుళాయిలు మంజూరు చేయగా పథకం ప్రారంభించిన అనంతరం 81,620 కుళాయిలు ఏర్పాటు చేశారు. ఇంకా 1,73,468 వరకు కనెక్షన్లు పూర్తి చేయాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో జలజీవన్ మిషన్ కింద రూ.133 కోట్ల వ్యయంతో 333 పనులు చేపడుతున్నారు. 117 పనులు ఇప్పటి వరకు పూర్తికాగా రూ.49.50కోట్లతో 79 పనులకు మూడు సార్లు టెండర్లు పిలిచినా స్పందన లేదు. కర్నూలు, గూడూరు, బెళగల్ గ్రామీణ మండలాల్లో రూ.12.14 కోట్లతో 36 పనులు చేపట్టడానికి టెండర్లు పూర్తి చేశారు. ఇంకా 276 పనులు చేయాల్సి ఉంది. జల జీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు 2024 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం కాగా కేంద్ర, రాష్ట్ర సగం నిధులు విడుదల చేయాల్సి ఉండగా పనులు పూర్తయి అప్లోడ్ చేసినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. నిధులు ఇవ్వకపోవడంతో తాము పనులు చేసినా డబ్బులు రావనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ముందుకు రావడం లేదు. అదీగాక సకాలంలో మెటీరియల్ రాకపోవడమూ మరో కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని జిల్లాల్లోనూ జల జీవన్ పనులు జరుగుతుండడంతో పైపులకు తీవ్ర డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. 2024 నాటికి లక్ష్యం పూర్తవుతుందా అన్న సందేహం వ్యక్తం అవుతోంది. జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి ఉన్నతాధికారులు పలు మార్లు సమీక్షలు నిర్వహించినా క్షేత్రస్థాయిలో మాత్రం పనులు పూర్తికావడం లేదు.



అభివృద్ధిని వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా మండల, జిల్లా స్థాయి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోటేశ్వరరావు సూచించారు. మంగళవారం జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'పై సమీక్షిస్తూ ప్రజాప్రతినిధులు సూచించిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. టెక్నికల్ సాంక్షన్స్ కూడా వీలైనంత త్వరగా ఇవ్వడంతో పాటు అప్లోడ్ చేయించాలని సిపిఒ , జిల్లా పరిషత్ సిఇఒను ఆదేశించారు. గ్రామ సచివాలయల సర్వీసులను ప్రజలకు అన్ని మెరుగైన సేవలు అందించడంతో పాటు ఎంపిడిఒలు నిత్యం సచివాలయాలను తనిఖీ చేయాలన్నారు. వాలంటీర్ల లాగిన్‌లో ఉన్న నూతన బియ్యం కార్డ్సును త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. ఐఆర్‌సిటిసికి సంబంధించి సచివాలయాల్లో పెండింగ్ ఉన్న రిజిస్ట్రేషన్స్ పూర్తి చేయాలన్నారు. ఎపి సర్వీసుల ద్వారా వచ్చిన రుసుమును ఎంపిడిఒలు వారి వద్దనే ఉంచుకోకుండా సంబంధిత ఖాతాలో జమ చేయాలన్నారు. పిఎంజెవైకు సంబంధించి డ్రైవ్ పెట్టి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్‌కు సంబంధించి 21,23,24 తేదిలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాటిలో మార్పులు, చేర్పులు చేసేలా ఎంపిడిఒలు కృషి చేయాలన్నారు. ముఖ హాజరుకు సంబంధించి ఇంకా ఎన్రోల్ కానీ వారు త్వరగా రిజిస్టర్ కావాలన్నారు. కుల, ఆదాయ ధృవపత్రాలను ఈ వారం చివరిలోపు మంజూరు చూసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. పంచాయతీల్లో అందరీ ఇళ్లకు, కమ్యూనిటీ కేంద్రాలకు వ్యక్తిగత మరుగదొడ్లు, హ్యాండ్ వాష్ కేంద్రాల శాతాన్ని స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఎస్‌బిఎం 2.0 యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. హౌస్ టాక్స్ కలెక్షన్‌ను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి స్థాయిలో వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇఒఆర్‌డిలను ఆదేశించారు. డ్వామాకు సంబంధించి లేబర్ రేట్ పెంచేందుకు ఎపిఒలు, ఎంపిడిఒలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో లేబర్ వేజ్ పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. వీలైనంత త్వరగా లేబర్ వేజ్ జమ చేసేలా చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని ఆదేశించారు. ఆధార్ సీడింగ్ పెండింగ్ ఉన్నవి త్వరగా పూర్తి చేయాలన్నారు. హౌసింగ్‌కు సంబంధించి ఈ నెల చివరి నాటికి రూఫ్ కాంక్రీట్ లెవెల్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలన్నారు. సచివాలయ పరిధిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది ద్వారా పూర్తి చేయించాలన్నారు. వివిధ దశల్లో ఉన్న నిర్మాణాల్లో పురోగతి సాధించేలా ఎఇలు కృషి చేయాలన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా ముఖ హాజరు యాప్ డౌన్లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో 21,325 మంది ఉద్యోగులు ఉండగా వారిలో 4,996 మంది 23 శాతం మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారని, ఇంకా మిగిలిన 16,329 మంది రెగ్యులర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు రిజిస్టర్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, సిపిఒ అప్పలకొండ, డిఆర్‌డిఎ పిడి వెంకట సుబ్బయ్య, హౌసింగ్ పిడి వెంకట నారాయణ, ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్, డిపిఒ నాగరాజు నాయుడు, డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కోటేశ్వరరావు

పదోన్నతులే...

- కేవలం అలవెన్స్ మాత్రమే
- డిఎస్‌సి పోస్టులకు పదోన్నతులతో భర్తీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌జిటి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు కల్పిస్తూ పోస్టింగులు చేపట్టడం పట్ల విద్యాశాఖ తీరు చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన వారికి ఆస్కూల్ అసిస్టెంట్ స్కేలు కాకుండా కేవలం నెలకు అలవెన్స్ రూ.2500 పేరుతో పోస్టింగ్ ఇవ్వడం పట్ల ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియ పేరుతో మంగళవారం కర్నూలు ఎ. క్యాంపు మంటోసారీపాఠశాలలో ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతుల ప్రక్రియ కౌన్సిలింగ్ నిర్వహించారు. కర్నూలు నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు వెంకట రంగారెడ్డి, అనురాధల పర్యవేక్షణలో ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టారు. గ తేడాది అక్టోబర్ మాసంలో ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులను కల్పించారు. ఇప్పుడు డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాల్సిన 30శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టుల ప్రక్రియకు పదోన్నతుల ద్వారా భర్తీ చేశారు. తాత్కాలిక సర్దుబాటు పేరుతో ఆయా స్కూల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ల పోస్టులకు అర్హత కలిగిన ఎస్‌జిటి ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించారు. ఈనెల 20వ తేదీన రాష్ట్ర హైకోర్టు ఉన్నత న్యాయస్థానంలో రేషనలైజేషన్ ప్రక్రియపై హైకోర్టులో కీలక తీర్పు వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చుక్కెదరవుతున్న నేపథ్యంలోనే తాత్కాలిక పదోన్నతులు సర్దుబాటు ప్రక్రియకు తెరలేపింది.

సీనియర్లను కాదని జూనియర్లకు పోస్టింగులు

వాస్తవానికి ఓ పాఠశాలలో అక్కడ సంబంధిత సబ్జెక్టుకు చెందిన స్కూల్ అసిస్టెంటుగా పదోన్నతి కల్పించిన వారి స్థానాలకు కూడా ఇప్పుడు జూనియర్లుగా పదోన్నతులు కల్పించారు. పదోన్నతి పొందిన వారికి పోస్టింగులు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పదోన్నతులు పొందిన జూనియర్ ఉపాధ్యాయులకు సీనియర్లను కాదని బలవంతంగా స్థానాలను కేటాయించడం పట్ల మండిపడుతున్నారు. ఏదైనా కొన్ని స్థానాలను బ్లాక్ చేసి పోస్టింగులు కూడా ఇస్తుండడం పట్ల ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.

గందరగోళ ప్రక్రియ పట్ల ఆగ్రహం

ఉపాధ్యాయుల పదోన్నతులు , సర్దుబాటు ప్రక్రియ గందరగోళంగా విద్యాశాఖ చేపడుతున్న ఈ వ్యవహార శైలి పట్ల ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించారు. తాత్కాలిక సర్దుబాటు ప్రక్రియను నిలిపివేయాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యాశాఖ చేపడుతున్న ఈ ప్రక్రియపై ఉపాధ్యాయుల సంఘాలతో చర్చించి తగు సూచనలు తీసుకున్న అనంతరం నిర్వహించాలని డిమాండ్ చేశాయి. ఇవేమీ పట్టించుకోకుండా విద్యాశాఖ ఉన్నత అధికారులు గందరగోళ సర్దుబాటు ప్రక్రియను నిర్వహించారు.

ఇక డిఎస్‌సి లేనట్లే

ప్రస్తుతం విద్యాశాఖ చేపట్టిన ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియతో రాబోయే కాలంలో డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా ఉండకపోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డిఎస్‌సి పోస్టుల భర్తీకి అనేక రోజులుగా వేచి చూసిన నిరుద్యోగ ఉపాధ్యాయులకు చుక్కెదురు కానుంది. టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియలో 70శాతం పదోన్నలతో ద్వారా చేపట్టాల్సి ఉండగా మిగిలిన 30శాతం డిఎస్‌సి ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. ఇప్పుడు 70శాతం ప్రక్రియను గత ఏడాది పూర్తి చేయగా 30శాతం ప్రక్రియను కూడా పూర్తిచేసి పోస్టులు భర్తీ ప్రక్రియ లేనట్లుగానే ప్రభుత్వ వ్యవహార శైలి ఉందనినిరుద్యోగ ఉపాధ్యాయులు విమర్శిస్తున్నారు.



అధికారులతో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు



ఇంజనీర్లతో మాట్లాడుతున్న సూపరిన్‌టెన్‌డెంట్ నరేంద్రనాథ్‌రెడ్డి

జిజిహెచ్‌లో నీటి సమస్య పరిష్కరించాలి

సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిజిహెచ్‌లో తలెత్తిన నీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఎపిఎంఎస్ఐడిసి ఇంజనీర్లను ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం జిజిహెచ్‌లోనీ తన చాంబర్లో డాక్టర్ జి.నరేంద్రనాథ్ రెడ్డి అధికారులతో నీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు విభాగాలైన ఎం సిహెచ్, సర్జరీ, ఫిమేల్ మెడికల్ వార్డు ఇతర విభాగాలలో నీటి సమస్యపై తనిఖీ చేశామని తెలిపారు. ఆసుపత్రిలోని కొన్ని విభాగాలలో నీటి సమస్యపై ఆరా తీశారు. పలు విభాగాల్లో నీటి సమస్యపై యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టాలని ఎపిఎంఐడిసి ఇంజనీర్లను ఆదేశించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో నీటి సరఫరాను మెరుగు పర్చాలని సిబ్బందిని ఆదేశించారు. పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శివబాల నగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, డా సునీల్ ప్రశాంత్, ఏపీఎంఐడిసి ఇంజనీర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ పోరుబాట వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జగనన్న ఇంటి నిర్మాణాలకు రూ.ఐదు లక్షలు పెంచి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిఆర్ భవన్‌లో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు జగనన్న ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.1,80,000 అమౌంటును ఐదు లక్షలకు పెంచాలని టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే స్వాధీనం చేయాలని జగనన్న కాలనీలో ఇస్తున్న ఇళ్ల స్థలాలను పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు కేటాయించాలని డిమాండ్లతో ఈ నెల 17 నుండి ఫిబ్రవరి 22 వరకు దశల వారి ఆందోళనలు భాగంగా సిపిఐ పోరుబాట కార్యక్రమం వాల్ పోస్టర్లను విడుదల చేసింది. కె. జగన్నాథం, సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి లు మాట్లాడారు. ఈ17 నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ, 30న రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టర్ కార్యాలయాలవద్ద ధర్నాలు, అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఫిబ్రవరి 22న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు

ఉచిత అంబులెన్స్ నిర్వహణకు రూ.10 వేలు విరాళం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఉచిత అంబులెన్స్ నిర్వహణకు రూ.పదివేలు విరాళాన్ని ఇచ్చిన డాక్టర్ రామమోహన రెడ్డికి సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె. ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా జనవరి 14న సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రారంభించిన ఉచిత అంబులెన్స్ నిర్వహణకు పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇ.పుల్లారెడ్డి, యాకోబు, నాగరాజు, ఈశ్వరయ్య లద్వారా విజయ హాస్పిటల్ అధినేత ఐఎంఎ జిల్లా కార్యదర్శి డాక్టర్ రామమోహన రెడ్డికి రూ. 10,000 విరాళంగా ఇచ్చారు. డాక్టర్ రామమోహన రెడ్డికి సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె. ప్రభాకర రెడ్డి, వైస్ చైర్మన్ రామాంజనేయులు, కన్వీనర్ జెఎన్.శేషయ్య, రంగస్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కె.ప్రభాకర రెడ్డిమాట్లాడుతూ కర్నూలు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించే ఉచిత అంబులెన్స్ కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు: 9490098734, 9290828301, 9247162195. కేవలం పెట్రోలు ఖర్చు మాత్రమే చెల్లించాలని , బాడుగ లేదు. అవసరమైన వారు ఉచిత అంబులెన్స్ సేవలువినియోగించుకోవాలని కర్నూలు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీస్రవంతి రాష్ట్ర కార్యదర్శి కెంగారమోహన్, సిఐటియు నాయకులు నాగరాజు పాల్గొన్నారు.



రూ.10 వేల చెక్కును అందజేస్తున్న డాక్టర్ రామమోహన్‌రెడ్డి

కేతవరంలో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కేతవరంలో కనుమ పండుగ రోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహిళలు చిన్నపిల్లలకు ముగ్గులు, మ్యూజికల్ చైర్స్, డాన్స్ పోటీలు యువతకు స్లో బైక్ ఉట్టి కొట్టడం వంటి వివిధ రకాల పోటీలను నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షులు జి.శ్రీధర్, డివైఎఫ్ఐ నాయకులు జి.కృష్ణ అధ్యక్షత వహించారు. బహుమతులు ప్రదానం చేయడం కోసం మహిళా సంఘం జిల్లా నాయకురాలు జి. ధనలక్ష్మి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న కేతవరం గ్రామ పెద్దమనిషి నాగేశ్వర రెడ్డి , ప్రజా సంఘాల నాయకులు రంగస్వామి , వెంకటేశ్వర్లు , సుబ్బరాయుడు , మహిళా సంఘం నాయకులు నాగమ్మ, లలితమ్మ, పద్మావతిలు పాల్గొన్నారు. ఐద్వా జిల్లా నాయకులు జి.ధనలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడారు. గ్రామాల్లో యువత మహిళలు విద్యార్థులను ఒకచోట కేతవరంలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించారన్నారు. కేతవరంలో 40 సంవత్సరాలకు పైగానే ఈ పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఎక్కువ ఆటలను ఆడించే దానికోసం కృషి చేస్తామని గ్రామస్తులు, మహిళలు, యువకులు, విద్యార్థులు అందరూ కలిసికట్టుగా కులమతాలకతీతంగా పాల్గొనాలన్నారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బుగ్గ రాముడు, నాగరాజు, సిద్ధన్న, మధుసూదన్ బాబు, వెంకటస్వామి, ప్రజా సంఘాల కార్యకర్తలు, మహిళలు, యువత,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న ఐద్వా జిల్లా నాయకులు ధనలక్ష్మీ

సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్:

సిఐటియు అఖిలభారత మహాసభలు ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు బెంగళూరులో జరుగుతున్నాయని మహాసభలను జయప్రద చేయాలని సిఐటియు జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, ఎండి.అంజిబాబు కోరారు. మహాసభల ముదిగింపు రోజైన 22న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక కర్షక భవన్‌లో మహాసభల పోస్టరును జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. గత మూడేళ్లుగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను సమీక్షించుకొని రాబోవు కాలంలో నిర్వహించవలసిన కర్తవ్యాలను రూపొందించుకొనుటకు ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు కర్నూలు జిల్లా నుండి ఐదుగురు డెలిగేట్స్ పాల్గొ నున్నారని తెలిపారు. ప్రభుత్వ మనసరిస్తున్న విధానాల వల్ల ధనవంతుడు మరింత ధనవంతుడు అవుతున్నాడని పేదవాడు మరింత పేదవాడు అవుతున్నాడని, ఇటువంటి విషయాలన్నీ సమగ్రంగా చర్చించి కార్మికుల హక్కుల కోసం రాబోకాలంలో పోరాటాలు రూపొందించుకొని వాటి జయప్రదానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్, రాష్ట్ర నాయకులు బి. రామాంజనేయులు , జిల్లా నాయకులు ఎం.గోపాల్, కార్యదర్శులు నాగేశ్వరావు, ప్రభాకర్, సాయిబాబ, విజయ్ ,నాగరాజు, ఉమాదేవి పాల్గొన్నారు



పోస్టర్‌ను విడుదల చేస్తున్న సిఐటియు జిల్లా నాయకులు



బహుమతులను ప్రదానం చేస్తున్న సిఐటియు నాయకులు ఏసు , గోపాల్,నరసింహులు

శరీన్ నగర్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో శరీన్ నగర్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ చిన్న యువతులకు తాడాట నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో మొదట బహుమతి కె.శాంతి, రెండో బహుమతి ఎం.మహాలక్ష్మి, మూడో బహుమతి రేణుక, మ్యూజికల్ సెర్చ్‌లో మొదట ప్రైస్‌నోబిక , రెండో ప్రైజ్ మేరీ తాడాటలో మొదటి ప్రైజ్ జాను, రెండో ప్రైజ్ ముబీనా గెలుచుకున్నారు. సిఐటియు నాయకులు ఎం.గోపాల్, న్యూ సిటీ సిఐటియు అధ్యక్షులు ఆర్ నర్సింలు, కెవిపిఎస్ నాయకులు జి.ఏసు, మహిళా సంఘం నాయకులు ఎం. ఉమా, బి.లక్ష్మీదేవి, ఎం.రాధమ్మ, సి.లక్ష్మీదేవి, ఇసుక బండ్ల సంఘం నాయకులు ఎం. నాగేష్, ఎంకె. గోకారి, కేశవరెడ్డి, సత్తిరాజు, మదిలేటి, కెవిపిఎస్ నాయకులు పి వెంకటస్వామి, కె.రవితేజ, మైబు, సుంకన్న, గురురాజు, రాజు శేఖర్, చందు, వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మట్టిపని కార్మిక సంఘం వెంకట్ రాముడు, మౌలాలి, సురేష్, పి.హుస్సేన్, ఎన్.ప్రభాకరు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాం భూపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం కాటసాని రాం భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లూరు మండలం చిన్న టేకూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్యెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామ నాయకులు కురువ పెద్ద ఈశ్వరయ్య, కె.నారాయణ, సర్పంచి లక్ష్మమ్మ ఎంపిటిసి సభ్యులు సోమన్న, ఉపసర్పంచి శ్రీరాములు, విద్యా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, బోయ శ్రీరాములు మురళి వెంకటేశ్వర్లురాజు, కల్లూరు జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి శారద, కర్నూలు కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, కార్పొరేటర్లు దండు లక్ష్మీకాంత్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివశంకర రెడ్డి పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని


అదనపు గదులకు భూమి పూజ చేస్తున్న మంత్రి గుమ్మనూరు

రూ.36 లక్షల నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలోని మాచాపురం గ్రామంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.36 లక్షల నిధులతో గ్రామస్తుల తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. మంగళవారం మాచాపురం గ్రామంలో సర్పంచి లక్ష్మీదేవి, చైల్డ్ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ రాష్ట్ర డైరెక్టర్ నిజాలు రెడ్డి ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అదనపు గదులు నాడు-నేడు కింద చేపట్టనున్న నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం మూడున్నర ఏళ్ల కాలంలో గ్రామానికి రూ.12.07 కోట్లను సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించినట్లు తెలిపారు. కర్నూలు-బళ్లారి రహదారి గ్రామ బస్ స్టేషన్ నుంచి 2 కిలోమీటర్లు సిసి రోడ్డు వేయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో మరో 30 ఏళ్ల కాలం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో వర్షాలు సరిగా లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఎంపిడిఒ గౌరీ దేవి, తహశీల్దార్ సుదర్శనం, ఇఒఆర్‌డి సూర్యనారాయణ, ఎఒ సురేష్ బాబు, ఎపిఎం రమేష్, ఎపిఒ కృష్ణమూర్తి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ మురళీ మోహన్, హౌసింగ్ ఎఇ అనిరుధ్, గుమ్మనూరు సోదరుడు శ్రీనివాసులు, సిఐ రామకృష్ణారెడ్డి, జడ్‌పిటిసి కిట్టు, ఎస్ఐ భూపాలుడు, ఎంపిపి భర్త లుమాంబ, సర్పంచులు అరుణ్‌కుమార్, మల్లయ్య, వైసిపి నాయకులు హంపి రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, దివాకర్ నాయుడు, నారాయణ రెడ్డి, హనుమంతు రెడ్డి, మధుర మోహన్ రెడ్డి, రామిరెడ్డి, నరసింహ స్వామి, గఫూర్, మీనుగు కృష్ణ, గిడ్డయ్య, లక్ష్మన్న స్వామి, తిరుమలేష్ నాయుడు, రామచంద్ర, చంద్రన్న పాల్గొన్నారు.

జగన్ సారథ్యంలో జన రంజక పాలన

- సంక్షేమ పథకాలతోనే ప్రజలకు మేలు - ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

- 10 వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో జనరంజక పాలన సాగుతోందని కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్ తెలిపారు. మంగళవారం కర్నూలు నగరంలోని 10వ వార్డు 24, 25వ సచివాలయం, లాల్ మస్జీద్, చేపల సందు, మాసుమ్ బాష దర్గా పరిధిలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే ప్రతి గడప వద్దకు సంక్షేమం నడుచుకుంటూ వస్తోందని తెలిపారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అందరికీ మంచి చేయాలనే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు చెబుతున్న మాటలు తనకెంతో సంతోషాన్ని కలిగించాయని తెలిపారు. ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికీ ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. స్థానిక నాయకులు, 10వ వార్డు కార్పొరేటర్ యూనుస్ బాషా, డాక్టర్ రేహన్ అలీ ఖాన్, పర్వేజ్ ఖాన్, నజీర్ అలీఖాన్, నూరుల్లా ఖాద్రీ సాహెబ్, సొహైల్ బాబా, షబ్బీర్ ఖాన్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

- ఎపి రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

అఖిలపక్ష రైతు సంఘాల కర్నూలు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఈనెల 26న చేపట్టే ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి కోరారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని నగరంలో బళ్లారి చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేపడుతున్నట్లు తెలిపారు. మంగళవారం నగరంలోని కార్మిక, కర్షక భవన్‌లో అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయ నల్ల చట్టాల రద్దు, ఎలక్ట్రిసిటీ బిల్లు ఉపసంహరణ, రైతు రుణమాఫీ, లకీంపూర్ ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలని కోరారు. వ్యవసాయ నల్లచట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో అమరులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని తెలిపారు. సన్న, చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు వాణిజ్య బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని చెప్పారు. ర్యాలీలో ట్రాక్టర్లు, మోటార్ బైక్‌లతో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతు రుణమాఫీ కేరళలో ఉన్న విధంగా రైతు ఉపశమన చట్టం తరహాలో కేంద్రం ఒక చట్టాన్ని తీసుకు రావాలని కోరారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

మోడీ ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన లేదని విమర్శించారు. 8 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థలకు రూ.11 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. ఇంకా బడా కార్పొరేటర్ల దగ్గర మొండి బకాయిలు రూ.7.30 లక్షల కోట్లు ఉన్నట్లు చెప్పారు. అత్యంత కీలకమైన విద్యుత్ రంగాన్ని గౌతమ్, అదాని, ముఖేష్ అంబానీ సంస్థలకు కారుచౌకగా అప్పజెప్పాలన్న కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. అందులో భాగంగా విద్యుత్ బిల్లు 2022 పార్లమెంటులో ఇటీవల ప్రవేశపెట్టి రైతాంగ ఉద్యమ విరమణ సందర్భంలో రైతు సంఘాలతో, విద్యుత్ వినియోగదారుల సంఘాలతో చర్చించిన తర్వాతనే పార్లమెంట్లో ప్రవేశపెడతామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటన్నింటినీ వెనక్కు తీసుకోవాలని 26న జరిగే ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, వెంకటేశ్వర్లు, రైతు స్వరాజ్య వేదిక నాయకులు పోతుల శేఖర్, రైతు సంఘం నాయకులు ఆర్లప్ప, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.5 లక్షలకు పెంచాలి

- ఎపి రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

జగనన్న కాలనీల్లోని ఇళ్ల నిర్మాణ వ్యయం రూ.5 లక్షలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మీ రెడ్డి, సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.సుదర్శన్, బసాపురం గోపాల్, జిల్లా సమితి సభ్యులు విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిమెంట్, స్టీలు, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపులు తదితర నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిన నేపథ్యంలో కేటాయించిన వ్యయం రూ.1.80 లక్షలు సరిపోవడం లేదన్నారు. తక్షణమే లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే లబ్ధిదారులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నాయకులు కుమారస్వామి, నాగరాజు, ప్రకాష్, వైటి.భీమేష్, శ్రీనివాసులు, రమేష్ కుమార్, లింగప్ప పాల్గొన్నారు.



గోడపత్రిక విడుదల చేస్తున్న నాయకులు

సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో దళిత, గిరిజనుల ఆర్థిక ప్రగతి, దళిత వాడల అభివృద్ధి కోసం పోరాడి సాధించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా చేపట్టారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి బి.తిక్కప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ బాబు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పిఎస్.గోపాల్, వ్యకాస జిల్లా నాయకులు లింగన్న, కెవిపిఎస్ నగర నాయకులు సతీష్, అంజి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని కోరారు. రాయలసీమ యూనివర్సిటీలో అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇస్మాయిల్, శ్రీనివాస్‌రావును సస్పెన్షన్ చేసి, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా సబ్ ప్లాన్ చట్టం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2019-20 బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రూ.15 వేల కోట్లు కేటాయించినా ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వ పథకమైన నవరత్నాల కోసం రూ.7257.44 కోట్లు, సాధారణ పథకాలకు రూ.2164.56 కోట్లు దారి మళ్లించారని తెలిపారు. మరోపక్క సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్సీలకు ప్రత్యేక ప్రయోజనాలు చేకూర్చే 27 పథకాలకు నామమాత్రపు కేటాయింపులతోనూ, మరి కొన్నింటికి సంపూర్ణంగా ఎగనామం పెట్టారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేస్తే తప్ప దళితులు ముందడుగు వేయలేరన్నారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేసేందుకు శాసనసభ సమావేశాన్ని జరిపి ఆర్డినెన్స్ తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎలాంటి త్యాగాలకైనా సిద్ధపడి ఉధృత పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కెజిబిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు యువరాజు, కెవిపిఎస్ మండల అధ్యక్షులు మునిస్వామి, పట్టణ నాయకులు విజయ్, దావీదు, మల్లి, కృష్ణమూర్తి, చక్రవర్తి, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వీరేష్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీనివాస్, సంతేకుడ్లూరు గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పరమేష్, సిద్ధప్ప, కమిటీ సభ్యులు ఎల్లప్ప, గాది, మహారాజు, మధు, ఇమ్మానుయేలు, ప్రేమ్, భూపతి, బాలకృష్ణ, విల్సన్, తాయప్ప, బంగారి, ఉరుకుంద పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా నాయకులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఆదోని విద్యార్థులు

ప్రజాశక్తి - ఆదోని

ఈనెల 16న కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ ఎన్నికల పోటీల్లో ప్రతిభ చాటి ఆదోనికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదోని ఫిలిప్స్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి అమర్ ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఆదోనిలో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. పురుషుల విభాగంలో ఆర్ట్స్ కళాశాలకు చెందిన బండారి రాజు, మహిళల విభాగంలో బి.అంజలి, బి.హరిత, బి.వరలక్ష్మి, కవిత, నేషనల్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్.శృతి ఎంపికయ్యారన్నారు. ఈనెల 25 నుంచి 27 వరకు విశాఖపట్టణం అంకుపాలెంలో జరిగే 70వ సీనియర్ స్టేట్‌మీట్‌లో పాల్గొంటారని అన్నారు. ఎంపికైన విద్యార్థులను, తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

ఆదోనిలో గరిష్ట పత్తి ధర రూ.8,540

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం గరిష్ట పత్తి ధర క్వింటా రూ.8,540 పలికింది. పత్తి ధర గత శుక్రవారం కంటే రూ.149 తగ్గింది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటా పత్తి కనిష్ట ధర రూ.6,356, మధ్య ధర రూ.8,089 పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మార్కెట్‌కు 345 (1430 క్వింటాళ్లు) లాట్ల పత్తి వచ్చినట్లు పేర్కొన్నారు.

తుంగభద్ర నదిలో ముసలి

- భయాందోళనలో రైతులు


తుంగభద్ర నదిలో ఉన్న ముసలి

ప్రజాశక్తి - కౌతాళం

తుంగభద్ర నదిలో ముసలి సంచరిస్తోంది. నదీతీరంలో ఉన్న రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని మేళిగనూర్ నుంచి వల్లూరు గ్రామం వరకు నది ప్రవాహం ఉంది. మంగళవారం కుంభాలనూర్, మురళి గ్రామ సమీపంలో ముసలి రైతు కంటపడింది. ఇక్కడే కాకుండా గతంలో నదీచాగి పరిసరాల్లో కూడా ముసళ్లు సంచరించాయి. రబీ సీజన్‌లో రైతులు తుంగభద్ర నదీతీరంలో నీటి కోసం పంపుసెట్ల వద్ద ఎక్కువగా వెళ్తుంటారు. ముసళ్లు సంచరిస్తుండడంతో పంపు సెట్ల వద్దకు వెళ్లడానికి భయపడుతున్నామని మురళి గ్రామానికి చెందిన రైతు పరసప్ప వాపోయారు. సంబంధిత అధికారులు ముసళ్లను పట్టుకుని వెళ్లాలని, వాటి నుంచి రక్షణ కల్పించాలని కోరారు.



గ్యాస్ ట్రబుల్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సి బెళగల్



మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామానికి చెందిన గంజహళ్లి (25) మంగళవారం గ్యాస్ ట్రబుల్‌తో అస్వస్థతకు గురై మృతి చెందారు. గ్రామస్తుల వివరాల మేరకు... గంజహళ్లి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం రాత్రి దినకర్మ ఉండడంతో మంగళవారం ఉదయం చుట్టాలను సాగనంపే పనిలోనే పడ్డారు. ఇంతలో గ్యాస్ ట్రబుల్ అంటూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బంధువులు, కుటుంబ సభ్యులు కర్నూలు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి భార్య సోమేశ్వరి ఉన్నారు. వివాహమై ఐదేళ్లు కాగా సంతానం కలుగలేదు.

భూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

- తహశీల్దార్ శివశంకర్ నాయక్

ప్రజాశక్తి - సి బెళగల్

భూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహశీల్దార్ శివశంకర్ నాయక్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం బురాన్‌దొడ్డిలో విఆర్ఒ పాండురంగయ్య, సర్వేయర్లు భూ సర్వే చేపట్టారు. రీసర్వేను తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ సమస్యలను తగ్గించేందుకే వైసిపి ప్రభుత్వం భూ సర్వేను చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అక్రమాలకూ తావు ఇవ్వరాదని సూచించారు.


రీ సర్వేను పరిశీలిస్తున్న తహశీల్దార్ శివశంకర్ నాయక్

వరి పంటకు పెట్టుబడి భారం

- గిట్టుబాటు ధర ఎక్కడ..?
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- జోరందుకున్న వరి నాట్లు

ప్రజాశక్తి - హొళగుంద

వరి పంట పెట్టుబడి భారంగా మారిందని, గిట్టుబాటు ధర ఎక్కడ అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యాంలో 62 టిఎంసిల నీటి నిల్వ ఉండడంతో రబీ సీజన్‌లో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. రైతులు పొలాలను బీడుగా వదులుకోలేక వరి నాట్లపై దృష్టి పెట్టడంతో ఎల్ఎల్‌సి కాల్వ కింద సాగవుతున్న పొలాల్లో వరి నాట్లు జోరందుకున్నాయి. ఎకరాకు 20 నుంచి రూ.25 వేల వరకు ఖర్చు వస్తుందని, ఎకరాకు వరి నారు రూ.3 వేలు, వరి నారు అంటించడానికి కూలీలకు రూ.3 వేలు, పొలం చదును చేయడానికి మరో రూ.5 వేలు అవసరం అవుతాయి. ఎరువులు, మందులకు రూ.10 వేలు ఎకరాకు రూ.30 వేల వరకు ఖర్చు రావచ్చని రైతులు పేర్కొంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సహాయం అందిస్తామని గొప్పలు చెప్పుకుంటాయే తప్ప రైతులు ఖర్చు పెట్టే పెట్టుబడి ముందు ప్రభుత్వం ఇచ్చే సహాయం ఏ మూలకూ సరిపోదని పేర్కొంటున్నారు. ప్రతేడాది పంట చేతికి వచ్చే సమయానికి ధరలు తగ్గడం బాధాకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.


వరి నాట్లు వేస్తున్న కూలీలు

ట్రాఫిక్‌తో ప్రజలు పరేషాన్...!

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ట్రాఫిక్‌తో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. ఈ కూడలిలో హాల్వి నుంచి ఆదోని వైపు, కౌతాళం నుంచి హచ్చోలి, సిరుగుప్ప వైపు ఇలా అనేక వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి, శ్రీనరసింహ ఉరుకుంద స్వామి పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఈ సర్కిల్ నుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఉదయం 9 గంటల సమయంలో వివిధ గ్రామాల నుంచి విద్యార్థులు పాఠశాలలకు పరుగులు తీస్తుంటారు. ఇలాంటి సమయంలో ఈ సర్కిల్‌లో వివిధ వ్యాపార సముదాయాల ముందు ద్విచక్ర వాహనాలు అడ్డంగా నిలపడంతో ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. మరి కొంతమంది రోడ్డుపై ఇష్టానుసారంగా నిలిచి ఉండడంతో బస్సుల రాకపోకలు ఇబ్బందిగా మారింది. స్థానిక పోలీసులు దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి
- ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ ఫౌండర్ నాగరాజు

ప్రజాశక్తి - హొళగుంద

విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ ఫౌండర్, ప్రెసిడెంట్ నాగరాజు తెలిపారు. సంక్రాంతి పండగ సందర్భంగా మంగళవారం స్థానిక సీజనల్ హాస్టల్ విద్యార్థులకు అంబేద్కర్, సావిత్రి బాయి పూలే, మదర్ థెరిసా జీవిత చరిత్ర, చేసిన సేవలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలు కూడా నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి మంచి పేరు తేవాలని సూచించారు. ఏదీ కూడా కష్టపడకుండా రాదని, చదువు కూడా అంతే కష్టపడి ఇష్టంతో చదవకపోతే భారంగా మారుతుందని చెప్పారు. విద్యార్థి దశ నుంచే ప్రణాళికతో ముందుకెళ్లి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. బుడగ జంగాల నాయకులు రామాంజనేయులు, లింగమయ్య, ఉపాధ్యాయులు సోహైబ్, దుర్గయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగరాజు

జ్యోతిబసు జీవితం అందరికీ ఆదర్శం

- సిపిఎం

నాయకుల నివాళి

ప్రజాశక్తి - ఆదోని


జ్యోతిబసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలితరం నేత జ్యోతిబసు జీవితం అందరికీ ఆదర్శమని సిపిఎం సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, పట్టణ, మండల కార్యదర్శులు లక్ష్మన్న, లింగన్న, కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న తెలిపారు. మంగళవారం జ్యోతిబసు వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ రాజకీయ అవనిలో ప్రజాస్వామ్య విలువలకు, ప్రజాస్వామ్య పాలనకు పరిపూర్ణ అర్థాన్నిచ్చేలా 24 ఏళ్లు బెంగాల్ ముఖ్యమంత్రిగా జ్యోతిబసు సేవలందించారని కొనియాడారు. ఎలాంటి అవినీతి మరక లేకుండా భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు కలిగిన భారత భూమిపై ఎలా పరిపాలన సాగించాలో చూపించిన పాలనాదక్షులు జ్యోతిబసు అని తెలిపారు. రైతులు, కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. నాయకులు విజయ్, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, చక్రవర్తి పాల్గొన్నారు.


ఎస్ఐకి ఘన సన్మానం

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లును పత్తికొండ సిఐ మురళీమోహన్ మంగళవారం ఘనంగా సన్మానించారు. పత్తికొండ పోలీసు స్టేషన్ నుంచి వెంకటేశ్వర్లు మంత్రాలయం పోలీసు స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్నారు. వెంకటేశ్వర్లుకు ఉన్నత పదోన్నతులు రావాలని పోలీసు సిబ్బంది ఆకాంక్షించారు. పత్తికొండ ఎస్ఐ గోపాల్, ఎఎస్ఐ సోమ్లా నాయక్, కానిస్టేబుల్ గోపాలకృష్ణ, మహిళా పోలీసులు, కెపిఆర్ వ్యవస్థాపకులు రామ్మోహన్ పాల్గొన్నారు.


ఎస్ఐని సన్మానిస్తున్న సిఐ

ప్రజాశక్తి
బుధవారం 18 జనవరి 2023
5
నంద్యాల





మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

సాగని 'జల జీవన్'

- నత్తనడకన పనులు
- 2024కు లక్ష్యం పూర్తవడంపై సందేహాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవస్థలకు చెక్ చెప్పడం, ప్రతి వ్యక్తికి 55 లీటర్ల స్వచ్ఛమైన నీటి అందించాలన్నది జల జీవన్ మిషన్ ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా గ్రామాల్లోని అన్ని కుటుంబాలకు కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది. స్థానికంగా తాగునీటి వనరుల లభ్యత, అవసరమైన చోట అదనపు బోర్లు, ట్యాంకులు, పైపులైన్లు నిర్మించి తాగునీటి సమస్యను అధిగమించడం ప్రధాన కర్తవ్యం. 2024 నాటికి పూర్తి చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా నిర్ధేశించాయి. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే అప్పటికల్లా లక్ష్యం చేరుకోవడం సందేహంగానే కనిపిస్తోంది. మెటీరియల్ కొరత, పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి...



జిల్లాలో జలజీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా 50 శాతం నిధులతో ఈ ప్రాజెక్టు ద్వారా ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలో జలజీవన్ మిషన్ కోసం 721 గ్రామాలను ఎంపిక చేశారు. ఆ ఎంపిక చేసిన గ్రామాల్లో 3,45,796 గృహాలు ఉండగా, 23.20లక్షల జనాభా ఉంది. జలజీవన్ ప్రాజెక్టుకు ముందు 90,720 కుళాయిలు మంజూరు చేయగా పథకం ప్రారంభించిన అనంతరం 81,620 కుళాయిలు ఏర్పాటు చేశారు. ఇంకా 1,73,468 వరకు కనెక్షన్లు పూర్తి చేయాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో జలజీవన్ మిషన్ కింద రూ.133 కోట్ల వ్యయంతో 333 పనులు చేపడుతున్నారు. 117 పనులు ఇప్పటి వరకు పూర్తికాగా రూ.49.50కోట్లతో 79 పనులకు మూడు సార్లు టెండర్లు పిలిచినా స్పందన లేదు. కర్నూలు, గూడూరు, బెళగల్ గ్రామీణ మండలాల్లో రూ.12.14 కోట్లతో 36 పనులు చేపట్టడానికి టెండర్లు పూర్తి చేశారు. ఇంకా 276 పనులు చేయాల్సి ఉంది. జల జీవన్ మిషన్ ప్రాజెక్టు పనులు 2024 నాటికి పూర్తి చేయాలనేది లక్ష్యం కాగా కేంద్ర, రాష్ట్ర సగం నిధులు విడుదల చేయాల్సి ఉండగా పనులు పూర్తయి అప్లోడ్ చేసినా కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయడం లేదు. నిధులు ఇవ్వకపోవడంతో తాము పనులు చేసినా డబ్బులు రావనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ముందుకు రావడం లేదు. అదీగాక సకాలంలో మెటీరియల్ రాకపోవడమూ మరో కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. అన్ని జిల్లాల్లోనూ జల జీవన్ పనులు జరుగుతుండడంతో పైపులకు తీవ్ర డిమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. 2024 నాటికి లక్ష్యం పూర్తవుతుందా అన్న సందేహం వ్యక్తం అవుతోంది. జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి ఉన్నతాధికారులు పలు మార్లు సమీక్షలు నిర్వహించినా క్షేత్రస్థాయిలో మాత్రం పనులు పూర్తికావడం లేదు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 74వ భారత గణతంత్ర దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, వేదిక బ్యాక్ గ్రౌండ్, సీటింగ్ తదితర ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. అధికారులకు కేటాయించిన విధుల్లో లోటుపాట్లు లేకుండా పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల లివిద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఒను ఆదేశించారు. ప్రభుత్వ అభివద్ధి కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా తదితర శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా ఉండాలన్నారు. ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితా పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, అడిషనల్ ఎస్పి రమణ, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ మహేశ్వరెడ్డి సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'ఫేస్' హాజరుతో ఇబ్బందులు

- పని చేయని సర్వర్ - అటు ఇటూ తిరుగుతూ ఉద్యోగుల ఇబ్బందులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫేస్ యాప్ ద్వారా అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అందరికీ తెలిసిందే. జనవరి 1 నుండి ఉన్నత స్థాయి అధికారులు అమలు చేయాలని, క్షేత్రస్థాయి ఉద్యోగులకు జనవరి 15 నుండి ఫేషియల్ హాజరు అమలు చేయాలని నిర్ణయించింది. 14, 15,16, భోగి, సంక్రాంతి, కనుమ కావడంతో మూడు రోజులు సెలవు దినాలు రావడంతో మంగళవారం మామూలుగా ఉద్యోగులు విధుల్లోకి వచ్చారు. అయితే ఫేషియల్ హాజరు కోసం ఉద్యోగులు నానా తంటాలు పడుతున్నారు. ఫేస్ యాప్ డౌన్లోడ్ చేసుకొని అందులో ఉద్యోగులు తమ ముఖాన్ని చూపిస్తూ హాజరు వేసుకోవాలి. అయితే ఆఫీసులలో ఇంటర్నెట్ కనెక్ట్ కాకపోవడం, కనెక్ట్ అయినా సర్వర్ మొరాయించడం వంటి సమస్యల తో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం 11:30, 12 గంటలైనా ఇంకా ఉద్యోగులు బయట అటు ఇటు ఫేస్ అటెండెన్స్ కోసం తిరుగుతూ కనిపించారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అటెండెన్స్ కోసం ఉద్యోగులు సిబ్బంది గుంపులు గుంపులుగా ప్రాంగణంలో తిరుగుతూ హాజరు వేసుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నప్పటికీ సర్వర్ మొరాయించడంతో సరైన సమయానికి హాజరు వేసుకోలేకపోయారు. అలాగే నంద్యాల టెక్కే వ్యవసాయ మార్కెట్ యార్డులో ఫేస్ అటెండెన్స్‌కు ఉద్యోగులు ప్రయత్నం చేయగా సర్వర్ పనిచేయకపోవడంతో ఉద్యోగులు ఎవరూ ఫేస్ యాప్‌లో అటెండెన్స్ వేసుకోలేకపోయారు. ఈ విషయాన్ని వ్యవసాయ మార్కెట్ రాష్ట్ర కార్యా లయానికి సమాచారాన్ని అందజేశారు. అలాగే కలెక్టరేట్లో కూడా చాలా శాఖలో ఈ అటెండెన్స్ కు ఉద్యోగులు దూరంగా ఉన్నారు. ఈ యాప్ హాజరు తో ఇబ్బందులు ఎదురవుతున్నా యని, విధులు నిర్వహించుకోలేకపోతున్నామని ఉద్యో గులు అంటున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ తీవ్ర సమస్యగా మారనుందని ఉద్యోగ సంఘాలు వాదిస్తున్నాయి. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్య తలెత్తు తుందని ఉద్యోగులు అంటున్నారు. బయోమెట్రిక్ వల్లనే ఇబ్బందులు ఎదుర్కొన్నామని, మళ్లీ ఇప్పుడు ఫేస్ హాజరు పేరుతో మరో యాప్ తెచ్చి ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించ కుండా ప్రభుత్వం ఇబ్బంది కలిగిస్తోందని ఉద్యోగులు బాహాటంగానే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ విధానాన్ని ఇలాగే కొనసాగిస్తే ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించలేరని అంటున్నారు.

ఫేస్ యాప్‌తో కుస్తీ పడుతున్న ఉద్యోగులు



26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

- రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న నంద్యాలలో జరుగు ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘాలు, ప్రజాసంఘాల నేతలు కోరారు. మంగళవారం నంద్యాల ఎన్జీవో కాలనీలోని పి నరసింహయ్య భవన్ లో జరిగిన రైతు సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్, అధ్యక్షుడు టి.రమేష్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శంకర్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సంటన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడులు పాల్గొని మాట్లాడారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. గతంలో ఢిల్లీలోని రైతాంగం పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మోడీ రైతులకు ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయలేదన్నారు. ఆ హామీల అమలు కోసం మరోసారి దేశవ్యాప్త ఉద్యమం చేపడుతున్నామని, అందులో భాగంగా జనవరి 26 నుండి ప్రారంభించి ఏప్రిల్ 5 వరకు చలో పార్లమెంట్ కార్యక్రమం దశలవారీగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరగబోతున్నాయన్నారు. ఈ క్రమంలోనే ఈ నెల 26న రైతు సంఘాలు, కౌలు రైతు సంఘాలు కార్మిక సంఘాలు, అన్ని వామపక్ష పార్టీల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలో రైతుల ట్రాక్టర్ ర్యాలీ జరుగుతుందని, జిల్లాలోని రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



ఫోటో రైతు సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ రాజశేఖర్

చెంచుల సమస్యల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్
- చెంచు గిరిజనులతో ముఖాముఖి

ప్రజాశక్తి - కొత్తపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చెంచుల అభివృద్ధి కోసం ఐటిడిఎ అధికారులను నియమించిందని, చెంచుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ హెచ్చరించారు. గిరిజన హక్కులు కాలరాస్తే ఎస్‌టి కమిషన్ ఊరుకోదన్నారు. మంగళవారం కొత్తపల్లిలోని భ్రమరాంబ చెంచు గూడెంను ఆయన సందర్శించారు. ముందుగా ఆయన చెంచు గిరిజనులతో ముఖాముఖి మాట్లాడారు. చెంచులు మాట్లాడుతూ తమ గూడెంలో 40 మంది చెంచులకు వ్యవసాయ భూములు లేవని, ఇంటి స్థలాలు, గృహాలు లేవన్నారు. వర్షాకాలం వస్తే గూడెం నుంచి బయటికి రావాలంటే రోడ్డు సరిగ్గా లేదని వాపోయారు. ఇంటింటికి కుళాయి, విద్యుత్ స్తంభాలు, స్మశాన వాటిక తదితర సమస్యలను విన్నవించారు. అనంతరం రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ నల్లమల్ల అడవులకు సమీపంలో జీవిస్తున్న చెంచుగూడెంలకు ఐటిడిఎ అధికారులు వస్తున్నారా లేదా, ఈ రోజు మాత్రమే వచ్చారా అని మండిపడ్డారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రతి అధికారి పాటు పడాలన్నారు. చెంచు గిరిజనులకు ఉపాధి పనులు కల్పించాలని, ల్యాండ్ పర్చేజ్ స్కీం కింద పొలాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. గిరిజనులు చిన్నారులను విద్యలో రాణించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య ఉన్నప్పుడే ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములను సర్వే చేసి ఆర్ఓఎఫ్ఆర్ ల్యాండ్ కింద భూ హక్కుచట్ట ప్రకారం ప్రతి ఒక్క గిరిజనుడికి పంపిణీ కార్యక్రమాన్ని త్వరలో చేయాలని ఐటిడిఎ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, గౌరవాధ్యక్షుడు శంకర్ నాయక్, జడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఒ మేరీ శ్రీనివాసులు నాయుడు, ఎపిఎం పుల్లయ్య, ఐటిడిఎ ఎపిఒ రాజు నాయక్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



చెంచుల సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం



ముస్లిం మైనార్టీ నాయకుని అంత్యక్రిల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

ముస్లిం మైనార్టీ నాయకుడు మృతి

- నివాళులర్పించిన మాజీ సర్పంచి బిసి

బనగానపల్లె : నియోజకవర్గంలోని అవుకు మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఇస్మాయిల్ ఖాన్ తండ్రి నబి ఖాన్(85) మంగళవారం మృతి చెందారు. విషయం తెలిసిన బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి గ్రామానికి చేరుకుని నబి ఖాన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు రక్తదాన శిబిరం

బనగానపల్లె : నేడు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నేడు టిడిపి కార్యాలయంలో ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని, కార్య క్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అనాధ మృతదేహానికి 'ఆ నలుగురు' అంత్యక్రియలు

బేతంచెర్ల : బేతంచెర్లలోని ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మంగళవారం ఓ అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. బేతంచర్లలో మైదుకూరుకు చెందిన శ్రీనివాసులు (40) యాచన చేస్తూ స్థానిక రైల్వే స్టేషన్లో తలదాచుకునేవాడు. శ్రీనివాసులు అనారోగ్యంతో మంగళవారం రైల్వేస్టేషన్‌లోనే మృతి చెందాడు. మృతుడు అనాధ కావడంతో బేతంచెర్ల పోలీసులు సమాచారం ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు భాషకు తెలియజేశారు. వెంటనే ఆయన తన సభ్యుల బృందంతో శ్రీనివాసులు మృతదేహానికి బేతంచెర్ల సర్వజన స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర, అక్బర్, పుల్లంరాజు, మాభాష, యూసుఫ్, ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు మృతదేహానికి తీసుకెళ్తున్న ఆ నలుగురు సంస్థ సభ్యులు

సిద్దేశ్వరం వద్ద రోడ్డు కం బ్యారేజ్ నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

కొత్తపల్లి మండలంలోని సిద్దేశ్వరం వద్ద కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఐకానిక్ బ్రిడ్జి బుదులు రోడ్డు కం బ్యారేజీని నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం నందికొట్కూరులోని సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీశైలం జలాశయం నిర్మాణం కన్నా ముందే సిద్దేశ్వరం వద్ద కృష్ణా, పెన్నా ప్రాజెక్టు నిర్మాణం కోసం 1951లోనే ప్లానింగ్ కమిషన్ అనుమతి ఇచ్చిందని, నాటి పాలకులు నిర్లక్ష్యం కారణంగా ప్రాజెక్టు నిర్మించలేకపోయారని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వ ఎల్లప్పుడూ 854 అడుగులు ఉండాలని, కానీ విద్యుత్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం, 69 జీవో పేరుతో కృష్ణ డెల్టా అవసరాల పేరుతో నీటిని 823 అడుగుల స్థాయికి తోడేయడం వల్ల పోతిరెడ్డిపాడు హెడ్డు రెగ్యులేటరికి నీరు అందక ప్రాజెక్టు దిష్టిబొమ్మలా మిగిలిపోయిందన్నారు. రాయలసీమ నుండి అనేకమంది ముఖ్యమంత్రిగా, ప్రధాన మంత్రులుగా ఎన్నికైనా రాయలసీమ కరువు కాటకాలతో ప్రజలు నిత్యం పనులు లేక గుంటూరు, విజయవాడ, బళ్లారి, హైదరాబాద్, బెంగళూరు ప్రాంతాలకు వలసలు పోతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ అవసరాల కోసం సిద్దేశ్వరం వద్ద నిర్మించే ఐకానిక్ బ్రిడ్జికి బదులుగా రోడ్డు కం బ్యారేజ్ నిర్మించి రాయలసీమ ప్రజలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె భాస్కర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, పి పకీర్ సాహెబ్, టి గోపాలకృష్ణ ,రామ్ రెడ్డి, ఏసన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు నాగేశ్వరరావు



హోమగుండంలో సుగంధ ద్రవ్యాలను వేస్తున్న ఇఒ

సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో పూర్ణాహుతి

శ్రీశైలం : శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడు రోజుల పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజు సంప్రదాయబద్ధంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో నారికేళములు, సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు హోమగుండంలో ఆహుతిగా సమర్పించారు. ఆ తర్వాత వసంతోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి : జడ్జి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కోర్టు ఆవరణలో ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి శైలజ అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మంగళవారం న్యాయవాదులతో ఆమె సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ అయ్యే కేసులలో కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలని, ఇందుకు న్యాయవాదులు రానున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. న్యాయవాదుల భాగస్వామ్యం ద్వారా కక్షిదారులకు అవగాహన కల్పించి తమ వంతు కృషి చేయాలని వారిని కోరారు. రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ తగాదాలకు సంబంధించిన కేసులలో రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రాజీ మార్గమే రాజమార్గమన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మురళీధర్ గౌడ్, ఏపిపి సోమశేఖర్ రెడ్డి, ఏజీపీ షఢక్, న్యాయవాదులు నేరెళ్ల మురళి మోహన్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శైలజ



రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది : మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

రాష్ట్రంలో వైసిపి రాక్షస పాలన కొనసాగు తున్నదని, ప్రతి ఒక్కరు ఇబ్బందులు గురవుతున్నారని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంలో భాగంగా ప్రజల మధ్య టిడిపి కార్యకర్తలు ఉండాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంఎం ఫంక్షన్ హాల్‌లో ఆర్‌టిఎస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నియోజవర్గంలోని అన్ని మండలాలకు చెందిన క్లస్టర్ ఇన్చార్జులు, బూత్ కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జులు సెక్షన్ ఇంచార్జులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో ప్రజల శాశ్విత దాహార్తిని తీర్చేందుకు 120 కోట్లతో తాగునీటి పథకాన్ని తీసుకొచ్చామన్నారు. సున్నిపెంటలో పేదలకు శాశ్విత గృహ నిర్మాణ పట్టాలు ఇచ్చామని తెలిపారు. రాబోవు కాలంలో పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి గతంలో మనం చేసిన విధానాలను వివరించడంతోపాటు వైసిపి చేస్తున్న మోసాలను వివరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్ధి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, శ్రీశైల దేవస్థానం మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి, హజ్ కమిటీ మాజీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

మెడికల్ క్యాంపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

పట్టణంలోని ఎంఎం ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో శ్రీశైలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి పస్పిల్ మున్నా బృందం ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రారంభించారు. ఉచిత మెడికల్ క్యాంప్‌లకు సహకరిస్తున్న శాంతిరామ్ హాస్పిటల్ యాజమాన్యం శాంతిరాముడిని అభినందించారు. కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పస్పిల్ మున్నా, వెన్న శ్రీధర్ రెడ్డి, వేణు, మల్లేశ్వర్ రెడ్డి, రేణుకాప్రసాద్, రాజా రెడ్డి, అబ్దుల్ హుస్సేన్ పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్పి

ప్రజాశక్తి - చాగలమర్రి

జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం చాగలమర్రి పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2021తో పోలిస్తే గత ఏడాది క్రైం రేటు చాలా వరకు తగ్గిందన్నారు. రహదారి ప్రమాదాల నివారణ చర్యలతో ఏడాది పాటు పరిశీలిస్తే 14 శాతం తగ్గాయన్నారు. జాతీయ రహదారులపై అధిక శాతం ప్రమాదాలు మధ్యాహ్నం 3 నుంచి 9 గంటలలోపే అధికంగా జరుగుతున్నాయన్నారు. ద్విచక్ర వాహనాల పై ప్రయాణించే ప్రజలు హెల్మెట్ తప్పని సరిగా ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్‌గా గుర్తించామని, ప్రజల అవగాహనకు ప్రమాదాల పై అవగాహన కల్గించే సూచికలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 7 ఫ్యాక్షన్ గ్రామాలు ఉండగా ఆయా గ్రామాల్లో పోలీస్ పికెటింగ్‌తో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి



ఆలమూరులో ప్రచారం నిర్వహిస్తున్న ప్రచారకులు అబ్దుల్ గఫార్

ధ్యానంతోనే కరోనా నియంత్రణ

రుద్రవరం : కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండటానికి ధ్యాన మార్గం ఒక్కటే తరుణోపాయమని అబ్దుల్ గఫార్ తెలిపారు. మంగళవారం రుద్రవరం మండలం ఆలమూరు గ్రామంలో ఆటో ద్వారా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆళ్లగడ్డ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ గఫార్ తన సొంత ఖర్చులతో ఆటో ద్వారా మైకు ఏర్పాటు చేసుకొని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ కరోనా ముప్పు ఇంకా ఉందని, రాబోయే రోజుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ధ్యానం ద్వారా ఎలాంటి వైరస్ అయినా దూరం చేయవచ్చన్నారు. ప్రజలు ధ్యానం చేయాలన్నారు. ఆయన వెంట పలువురు ప్రచారకులు ఉన్నారు.

అంగన్వాడీ వర్కర్, ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, ఆయాల నియామకాలకు మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు కలెక్టర్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో డిఆర్ఓ బి.పుల్లయ్య పర్యవేక్షణలో జరిగాయి. మొత్తం 15 అంగన్వాడి వర్కర్లకు 61 మంది, ఒక మినీ వర్కర్ పోస్టుకు 6 మంది, 73 ఆయా పోస్టులకు 150 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఐసిడిఎస్ పిడి లీలావతి ఇంటర్వ్యూ ప్రక్రియను చేపట్టారు. ఇంటర్వ్యూలు పారదర్శకంగా జరిగాయని, ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఇంటర్వ్యూలు చేపట్టామని పిడి లీలావతి పేర్కొన్నారు. త్వరలో ఇంటర్వ్యూల్లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందిస్తామని ఆమె పేర్కొన్నారు. డోన్, ఆత్మకూరు, నంద్యాల ఆర్‌డిఒలు, సిడిపిఒలు చంద్రకళ, పద్మావతి, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు రాయలసీమ ధర్మదీక్ష

నంద్యాల : కర్నూలులో కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం సాధనకు రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ దగ్గర రాయలసీమ ధర్మదీక్ష నిర్వహిస్తున్నట్లు సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల కింద 19 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందాల్సి వుండగా కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు లభిస్తోందన్నారు. మన భూభాగం నుండి వందలాది టిఎంసిల నీరు దిగువకు పోతున్నా పూర్తి నీటి హక్కులను వునియోగించుకోలేని దుస్థితి రాయలసీమదన్నారు. రాయలసీమ ప్రాంత ప్రాజెక్టులకు పూర్తి నీటి హక్కులు లభించాలంటే కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలన్నారు. నేడు ఉదయం 9.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జరిగే రాయలసీమ ధర్మ దీక్షలో ఈ ప్రాంత రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా వేముల రోహిత్ వర్ధంతి

నందికొట్కూరు : వివక్ష, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల వర్ధంతి సందర్భంగా మంగళవారం నందికొట్కూరులోని జై కిసాన్ పార్కులో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.రంగమ్మ, సిఐటియుసి మహిళా అధ్యక్షురాలు ఆర్ జయరాణిలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాలాన్ బి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

చెంచు కాలనీలో ఇంటింటి సర్వే

పగిడ్యాల : మండలంలోని చెంచు కాలనీలో ఇంటింటా సర్వే చేసినట్లు ఎంపిడిఒ వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. శ్రీశైలం ఐటిడిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పగిడ్యాల చెంచు కాలనిలో హౌస్ హోల్డ్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఏపిఎస్‌హెచ్ ఫార్మాట్ ప్రకారం అన్ని చెంచు గూడేంలలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, ఐటిడిఎ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఓబులేస్, గోవిందు, శ్రీనివాసులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం నిర్మాణానికి స్థల పరిశీలన

బేతంచెర్ల : బేతంచెర్ల మండలం ఎం.పెండేకల్లు గ్రామం పరిసర ప్రాంతంలో వ్యర్థాలతో సంపద సృష్టించే కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని అధికారులు మంగళవారం పరిశీలించారు. ఎంపిడిఒ వెంగన్న, తహశీల్దారు నరేంద్రనాథ్ రెడ్డి, ఉపాధి ఏపీవో శేషన్న, సచివాలయ సిబ్బందితో కలిసి స్థలాన్ని పరిశీలించారు. సంబంధిత స్థల వివరాలను పూర్తిగా నివేదిక రూపంలో సాధ్యమైన త్వరగా తయారుచేసి ఇవ్వాలని గ్రామ అధికారులకు సూచించారు.

శంకర మల్లేశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శించుకున్న కుమార పండితాచార్య స్వామి

జూపాడుబంగ్లా : మండలంలోని తూడిచర్ల గ్రామంలో వెలసిన భ్రమరాంబ సమేత శంకర మల్లేశ్వర స్వామి లింగమయ్య స్వామి, కాశిరెడ్డి నాయన ఆశ్రమాలను బళ్లారి జిల్లా డి.అనంతపురం శ్రీశైల మఠం శాఖ కుమార పండితాచార్య స్వామి దర్శించారు. మంగళవారం ఇక్కడికి వచ్చిన స్వామికి ఆలయ పురోహితులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ క్షేత్రం రాబోయే రోజుల్లో మహా పుణ్యక్షేత్రంగా వెలుగొందుతుందని స్వామిజీ తెలిపారు. ఆలయ పూజారి వడ్డెమాను శ్రీనివాస్ శర్మ ఆలయ మర్యాదలతో స్వామిజీని సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, గుంజపల్లి నాగేంద్ర గౌడ్, వేణుగోపాల్, కావుల శంకర్, పెద్ద దస్తగిరి, తెలుగు వెంకటేశ్వర్లు, ఆశ్రమ పూజారి రామకష్ణ, నూరు మామా వడ్డే శంకర్, అల్లి సాహెబ్, చినన్న, ఆశ్రమ నిర్వాహకులు సేవకులు పాల్గొన్నారు.

పిడిఎస్ బియ్యం పంపిణీకి 20 వరకు గడువు

నంద్యాల కలెక్టరేట్ : ఈ సంవత్సరం జనవరి నెల ఎండియూల ద్వారా పిడిఎస్ బియ్యం పంపిణీ గడువు ఈ నెల 20 వ తేదీ వరకూ పొడిగించి నట్లు జిల్లా సివిల్ సప్లై అధికారి రాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకూ పిడిఎస్ బియ్యం పొందని కార్డుదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బండలాగుడు పోటీల విజేతగా తాడిపత్రి వృషభాలు

పగిడ్యాల : మండలంలోని పడమర ప్రాతకోట గ్రామలోని అన్నపూర్ణ కాశివిశ్వేశ్వర నందేశ్వర స్వామి వార్ల తిరుణాల సందర్భంగా నిర్వహించిన అంతర్ రాష్ట్ర న్యూ కేటగిరి వృషబాల బండలాగుడు పోటీలలో తాడిపత్రి చెందిన ఎం రమేష్‌బాబు వృష భాలు 3299 అడుగులు బండ లాగి మొదటి స్థానంలో నిలి చాయి. ఓర్వకల్లు మండలం శివకోట పిఆర్ పల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు వృషబాలు రెండవ స్థానం, పత్తికొండ మం డలం పుచ్చకాయలమడకు చెందిన గొంగల చంద్ర వృషబాలు మూడవ స్థానం, కర్నూల్‌కు చెందిన రవీంద్రనాథ్‌శర్మ వృషబాలు నాల్గవ స్థానంలో నిలిచాయి. తాడిపత్రికి చెందిన బయ్యన్న మాదల్ వృష భాలు ఐదవ స్థానంలో నిలిచాయి. విజేతలకు బహుమతులు వరు సగా రూ.50 వేలు, రూ 35వేలు, రూ 20వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు వృషభరాజుల యజమానులకు ప్రదానం చేశారు.



ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే గడప గడప : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పాములపాడు

ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ముఖ్యమంత్రి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. మంగళవారం మండలంలోని పెంచికలపల్లె, మద్దూరు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందు తున్నాయా లేదా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి రోడ్లు, గృహాలు, పెన్షన్ తదితర సమస్యలు తీసుకొచ్చారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మద్దూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తహశీల్దార్‌ను సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ రత్న రాధిక, ఎంపీడీవో సుమిత్రమ్మ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ అక్తరున్నిసాబి, ఎంపిటిసి బషీర్ అహ్మద్, వైసీపీ మండల నాయకులు రామలింగేశ్వర రెడ్డి, నాయకులు చౌడయ్య, బాలీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జబ్బారు, రమణ, రాజన్న, స్వామి దాసు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలి

ప్రజాశక్తి - కొత్తపల్లి

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్ తెలిపారు. మంగళవారం కొత్తపల్లిలో శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల కార్యక్రమం నిర్వహించారు. జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి కొత్తపల్లి రజిని జట్టుకు రూ.20,016, రెండవ బహుమతి రూ.10,016 ముసలమడుగు జట్టుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం స్పోర్ట్స్ కోట కింద ప్రభుత్వ ఉద్యోగం కూడా వస్తుందన్నారు. క్రికెట్ పోటీలకు 45 టీములు పాల్గొనడం సంతోషకరమన్నారు. అందులో కొత్తపల్లి రజిని, ముసలమడుగు జట్లు మొదటి రెండవ స్థానాలు గెలుపొందడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో వెలుగోడు వైస్ ఎంపీపీ నజిరుద్దీన్, ఎంపిటిసి మిద్దె రాజేష్, సరస్వతి పాఠశాల కరస్పాండెంట్ మల్లయ్య, నిర్వాహకులు అశోక్, రవి, రాజ్ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం



రైతుల సమస్యలు పట్టని వైసిపి ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూర్

రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పట్టించుకోవడంలేదని, ఎత్తిపోతల పథకాలలో మోటర్లు చెడిపోతే రిపేర్ చేయడానికి డబ్బులు లేవంటున్నారని టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి విమర్శించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం శోచనీయమన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అన్నింటినీ పక్కదారి మళ్ళించి వారికి అన్యాయం చేశారని, బీసీలకు కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా వారికి అందించకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రాయలసీమకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. అభివద్ధి శూన్యమైన రాష్ట్రం వెనుకబాటుతనంలోకి వెళ్లిపోయిందన్నారు. కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, గుండం రమణారెడ్డి, వీరం ప్రసాద్ రెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి,మూర్తు జావలి, ఓబుల్ రెడ్డి,బండి జయరాజు, కళాకరు, నిమ్మకాయల మోహన్, బొల్లెద్దుల రాజన్న, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాండ్ర శివానంద రెడ్డి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - బేతంచర్ల

లారీ, ఆటో, బస్సు, ట్రక్కు తదితర రవాణా రంగం కార్మికులందరికీ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు వైబి వెంకటేశ్వర్లు, వై.ఎల్లయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బేతంచెర్లలోని లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో సిఐటియు పట్టణ కార్యదర్శి సంజీవ నాయుడు, ఉపాధ్యక్షుడు బి.రామాంజనేయులు అధ్యక్షతన రవాణా రంగం కార్మికుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు ఎస్.సాధిక్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్యలు మాట్లాడారు. కేంద్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం రవాణా రంగం కార్మికులకు పని భద్రత, కనీస వేతనం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కూడా వత్తాసు పలకడం విచారకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనల వల్ల రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసేలా రోడ్డు ట్యాక్స్‌ని 30 శాతానికి పెంచి రవాణా రంగాన్ని మరింత సంక్షోభంలో కూరుకుపోయేలా జీవోలు తీసుకురావడం అన్యాయ మన్నారు. కార్మికులకు ప్రతి ఒక్కరికి రూ.26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రం తరహా రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జె.శ్రీనివాసులు, ఎస్ఏ కలాం మాదన్న, రామకృష్ణ, రాముడు, పెద్దన్న, వెంకటరాముడు, స్వామి నాయుడు, పాపారాయుడు, రాజు, వన్నూరు జాకీర్ హుస్సేన్, బాలకృష్ణ, రమణారెడ్డి, విష్ణు, సుధాకర్, వెంకటేష్ నాయక్, పుల్లన్న నాయక్, గోపాల్, ఎస్.ఖాజా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

అహోబిలేసుని ఉత్సవ పల్లకీకి ఎమ్మెల్యే పూజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిల శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవ పల్లకి సోమవారం రాత్రి అహోబిలం నుంచి బాచేపల్లి గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా బాచేపల్లి గ్రామస్తులు ఉత్సవ పల్లకికి ఎదురేగి ఘనంగా స్వాగతం పలికారు. మంగళవారం స్థానిక ఎంపిటిసి కసెట్టి నాగేశ్వరరావు ఆహ్వాన మేరకు ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి బాచేపల్లి గ్రామానికి వెళ్లారు. అనంతరం ఉత్సవ పల్లకికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు కళ్యాణ రంగన్ వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహారెడ్డి, మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఆళ్లగడ్డలో గడపగడపకు : ఆళ్లగడ్డలని 5వ సచివాలయం పరిధిలోని పాతూరు వీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొననున్నారని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

సైకో పోయి.. సైకిల్ రావాలి : టిడిపి

ప్రజాశక్తి - పగిడ్యాల

రాష్ట్రంలో వైసిపి రాక్షస, సైకో పాలన పోయి బాబు రామరాజ్యం రావాలని టిడిపి నందికొట్కూరు నియోజకవర్గ నాయకులు బండి జయరాజ్, మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం టిడిపి నాయకులు లోకానందరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన వైసిపికి అధికారంలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. పింఛన్ మీదే ఆధారపడి జీవనం గడుపుతున్న వృద్ధులకు, వింతతువులకు తీసివేయడం దారుణమన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో పింఛన్లు తొలగించకుండా పంపిణీ చేసేవారన్నారు. గత ఎన్నో ఏళ్ల తరబడి మూర్వకొండ, అర్లపాడు ఘాట్ల నుండి కృష్ణానదిపై సింగోటం జాతరకు నందికొట్కూరు, ఆత్మకూర్ నియోజకవర్గ ప్రజలు తరలి వెళ్లేవారని, ప్రస్తుతం బోటు ప్రయాణం నిషేధించడం విచారకమన్నారు. కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా నదిపై బోటు ప్రయాణం నిషేధించడం విడ్డూరంగా ఉందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో సింగోటం జాతరకు వెళ్లే ప్రజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి పంపేవారని తెలిపారు. బస్సు ప్రయాణం మూడు గంటలు, ఖర్చు దాదాపు రూ.400 అవుతుందని, అదే మూర్వకొండ, అర్లపాడు ఘాట్ల నుంచి నదిపై రూ.100 ఖర్చుతో ప్రజలు వెళ్లేవారన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రెండు కార్లకు నీరు ఇచ్చిన ఘనత మాండ్ర శివానందరెడ్డికే దక్కిందన్నారు. ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంభిస్తున్న సిఎం జగన్ మోహన్‌రెడ్డికి ఓటు వేసి పెద్ద తప్పు చేశామని ప్రజలు సిగ్గు పడుతున్నారన్నారు. ఆ తప్పును సరిదిద్దుకుని వచ్చే ఎన్నికలో టిడిపికి ఓట్లు వేసి గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామిరెడ్డి, శివారెడ్డి, నాగేశ్వరరావు, కుమారస్వామి, నాయకులు పాల్గొన్నారు.



నెహ్రూనగర్‌లో ఇదేం కర్మ కార్యక్రమం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

- డిసిసి అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 20న జరగబోయే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని డిసిసి అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, తెలంగాణ ఎంపీ, ఎపి హాత్ సే హాత్ జోడో యాత్ర ఇంఛార్జి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎఐసిసి కార్యదర్శి సిడి మేయప్పాన్, ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలీ హాజరవుతున్నారని తెలిపారు. నంద్యాల పార్లమెంటు నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన, కార్యదర్శులు, మండల అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్య కర్తలు అభిమానులు అందరూ తరలిరావాలని కోరారు. డోన్ నియోజకవర్గంలో దొరపల్లి బ్రిడ్జి నందు జరిగిన ప్రమా దంలో మరణించిన వారి కుటుంబాలకు 40 లక్షల రూపా యలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, తక్షణమే దొరపల్లి, మల్లంపల్లి, లక్ష్మీపల్లి, బొంతిరాల్ల గ్రామాలకు వెళ్ళడానికి అండర్ పాస్ బ్రిడ్జి లేదా సబ్ వే నిర్మించాలని కోరారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య : బండి ఆత్మకూరు మండలంలో జర్నలిస్టు బాలశౌరిపై వైసిపి నాయకులు దాడి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. వెంటనే ఎస్పి, డిఎస్పి జోక్యం చేసుకొని విచారణ చేపట్టి దాడి చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాల శౌరిని ఆయన పరామర్శించారు.



బాధితుడిని పరామర్శిస్తున్న లక్ష్మీ నరసింహ

భూ యజమాని సంతకం లేకుండా కౌలు కార్డులు ఇవ్వాలి

- ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్

ప్రజాశక్తి - నంద్యాల

భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతులకు కౌలు కార్డులు ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాలలోని టి.నరసింహయ్య భవన్‌లోకౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం మార్కు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుదారులు సిసిఆర్సి కార్డులు లేక రైతు భరోసా, పిఎం కిసాన్, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన సందర్భంలో పరిహారం అందక ప్రతి ఏటా నష్టపోతూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011లో కౌల్దారులకు భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు కార్డులు, పంట రుణాలు అందరికీ విరివిగా అందేవన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక 2019లో కౌలు రైతులకు దుర్మార్గమైన చట్టం తీసుకొచ్చారని, భూ యజమాని సంతకం ఉంటేనే కౌలు కార్డు వస్తుందని చట్టంలో పొందుపరిచారన్నారు. కౌలు రైతులకు వ్యతిరేకమైన చట్టాన్ని వెంటనే సవరించాలని లేదా రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు డి. సోమన్న, నరసింహులు, ఏలియా, భాస్కరు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పి. సుధాకర్

ఇచ్చిన పొలాలు అన్యాక్రాంతమయ్యాయి

- రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యుడికి చెంచులు ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పొలాలు, ఇళ్ల స్థలాలు ఇచ్చినట్లు చూపించారని, ఆ పొలాలు ఇప్పుడు అన్యాక్రాంతం అయ్యాయని చెంచులు రాష్ట్ర ఎస్‌టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్టీ కమిషన్ సభ్యులు పర్యటనలో భాగంగా రెండో రోజు ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గ్రామాన్ని ఆయన సందర్శించారు. కరివేన రవీంద్ర నాయక్, శివ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఆయన హాజరయ్యారు, కమిషన్ తో పాటు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఎస్టీ కమిషన్ సభ్యులు గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడారు. చెరువుల్లో చేపల పెంపకంపై అధికారులు అడ్డుపడుతున్నారని, లైసెన్స్ ఇవ్వకుండా, వారి జీవనోపాధికి అడ్డుకట్టవేస్తున్నారని ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రేషన్ కార్డ్, ఆధార్ కేంద్రాన్ని గ్రామంలోని సెంటర్లు ఏర్పాటు చేసుకొని చెంచులకు అందుబాటులోకి ఉండేలా చూడాలని, అన్యాక్రాంతం అయిన పొలాలు లబ్ధిదారులకు అతి త్వరలోనే మంజూరు చేసి ఇవ్వాలని ఆర్డిఓకు ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ ఆదేశాలు జారీ చేశారు. రీ సర్వే చేసి స్మశాన వాటికకు రెండు ఎకరాలు స్థలం కేటాయించాలని, ప్రతి ఒక్క చెంచు కుటుంబానికి స్థలం వచ్చేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో దాసు, నంద్యాల జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి హుస్సేనయ్య, ఐటిడిఏ స్పెషల్ ఆఫీసర్ కేజీ నాయక్, ఎండిఓ మోహన్ కుమార్, ఐసిడిఎస్ అధికారులు, ఎస్ఐ హుస్సేన్ భాష, డిప్యూటీ తాసిల్దార్, సచివాలయ సిబ్బంది, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బాలునాయక్, వెలుగోడు వైస్ ఎంపీపీ శంకర్ నాయక్, జిపిఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు శంకర్ నాయక్, మల్లేష్ నాయక్, సర్పంచ్ శివ నాయక్, శ్రీశైలం ఇన్చార్జి రాము నాయక్, నాగేష్ నాయక్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



- గిరిజనులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్టి కమిషన్ సభ్యుడు శంకర్ నాయక్



మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

గంగమ్మకు మాజీ మంత్రి పూజలు

శిరివెళ్ల : మండల కేంద్రంలోని గంగమ్మ దేవాలయంలో టిడిపి ముఖ్య నాయకుడు సుర రాజా, మరియు సూర రామ బ్రదర్స్ మంగళవారం నిర్వహించిన గంగమ్మ పూజా కార్యక్రమంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె భర్త భార్గవ్ రామ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీమంత్రికి మండల కన్వీనర్ కాటమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప, ఆధ్వర్యంలో భూమా అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, భూమ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20న రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు సిద్ధం చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 20వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్ జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ పాణ్యం మండలంలోని నెరవాడ మెట్ట వద్ద ఉన్న ఏపీ గిరిజన బాలికల పాఠశాలలో గిరిజనులతో గవర్నర్ ముఖాముఖి కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టేందుకు ముమ్మర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖాముఖి కార్యక్రమంలో దాదాపు 1500 మంది గిరిజనులు పాల్గొననున్నారని, ఈ మేరకు మహిళలు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓను ఆదేశించారు. సభా వేదికతో పాటు గ్రీన్ రూమ్, సేఫ్ రూమ్, గిరిజన సంప్రదాయ స్టాళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ అధికారులను ఆదేశించారు.ఐటిడిఏ, డిఆర్డిఏ, ఇతర సంక్షేమ పథకాల లబ్దిని గిరిజన లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, అడిషనల్ ఎస్పి రమణ, ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్పీ మహేశ్వరెడ్డి సంబందిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

ఆత్మకూర్ : గెలుపోటములను ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శ్రీ బుడ్డా వెంగళ రెడ్డి మెమోరియల్ ట్రోఫీ శ్రీశైలం నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. ఈ పోటీల్లో మొత్తం 24 టీములు పాల్గొన్నాయి. ఆత్మకూరు పట్టణానికి చెందిన మహమ్మద్ లేవెన్ టీమ్ గెలుపొందగా.. రన్నర్స్‌గా ఆత్మకూరుకు చెందిన లిటిల్ లెజెండ్స్ టీమ్ నిలిచింది. మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మొదటి బహుమతి రూ.50 వేలు, ట్రోఫీ, రెండవ బహుమతి రూ.25 వేలు, ట్రోఫీ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరిస్ లిటిల్ లెజెండ్స్ టీమ్‌కు చెందిన ఎ.జాహిద్‌కు అందజేశారు.



బహుమతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా



టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో భేటీ అయిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

టిడిపి అధినేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే భూమా

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి మంగళవారం టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో కలిశారు. నంద్యాల నియోజకవర్గం పరిణామాలపై చర్చించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, ఇదేం కర్మ, పట్టణంలో జరుగుతున్న కార్యక్రమాలపై చంద్రబాబునాయుడుతో చర్చించినట్లు సమాచారం.

గ్రంథాలయాన్ని సంస్థ అధ్యక్షులు తనిఖీ

నంద్యాల : నంద్యాల శాఖ గ్రంథాలయాన్ని కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మద్దూరి సుభాష్ చంద్రబోస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, పుస్తకాల అమరికను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ నిధులకు రావాల్సిన సెస్ బకాయిల వివరాలు తెలుసుకున్నారు. త్వరితగతిన బకాయిలను చెల్లించే విధంగా మున్సిపల్ అధికారులను సంప్రదించి చర్యలు తీసుకోవాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. గ్రంథాలయ పాఠకులు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి వారికి కావాల్సిన మెటీరియల్‌ను సత్వరంగా అందజేస్తామని తెలిపారు.

తెలుగు గంగ ఆయకట్టుకు నీటిని విడుదల చేయండి : ఎమ్మెల్యే

ఆళ్లగడ్డ : తెలుగు గంగ ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి తెలుగు గంగ ఈఈకు సూచించారు. మంగళవారం నంద్యాల తెలుగు గంగ ఈఈ వెంకటరమణను ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే గంగుల కలిసి సమావేశమయ్యారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 13వ బ్లాక్ నుండి 37వ బ్లాక్ వరకు సమృద్ధిగా నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే ఈఈని కోరారు. ఈ నీళ్లు విడుదల చేయడం వల్ల ఆళ్లగడ్డ, రుద్రవరం, సిరివెళ్ల, చాగలమర్రి రైతులకు ఆయకట్టుకు నీరు అందుతుందని చెప్పారు. స్పందించిన ఈఈ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చొరవతో తెలుగు గంగ రైతులకు సాగునీటి సమస్య తీరనున్నది. ఎమ్మెల్యే వెంట ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించండి

బనగానపల్లె : పిడిఎఫ్ ఎమ్మెల్సీలు బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు శివ కృష్ణ యాదవ్ కోరారు. మంగళవారం మండలంలోని నందవరం గ్రామంలో బీసీ యూత్ ఆధ్వర్యంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజా సమస్యల కోసం పోరాడే వారిని, పట్టభద్రులు ప్రజా సంఘాల బలపరుస్తున్న పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నందవరం బీసీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



నాగరాజును గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం